# 2

# కొర్నేలీ మార్పు

*"ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీ-కరించును" (అపొస్తలుల కార్యములు 10:35).*

కొర్నేలీ మరియు అతని యింటివారి మార్పు అన్యజనులు క్రైస్తవ్యంలోనికి అంగీ-కరింపబడిన తొలి రికార్డు అయ్యుంటుంది. ప్రభువువారి సూచనను బట్టి, దేవునియందు విశ్వాసముంచిన శతాధిపతియగు కొర్నేలీ యింటికి యొప్పేనుండి కైసరయకు పేతురు వెళ్లాడు. పేతురు అతనికిని, అతని యింట కూడినవారికందరికిని ప్రసంగించాడు. మనం యిలా చదువుతాం,

> "ఇదియుగాక దేవుడు సజీవులకును మృతులకును న్యాయాధిపతినిగా నియమించినవాడు ఈయనే అని ప్రజలకు ప్రకటించి దృఢసాక్ష్యమియ్యవలెనని మాకు ఆజ్ఞాపించెను. ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాప క్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను."
>
> పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను (అపొస్తలుల కార్యములు 10:42-44).

గతంలో అపొస్తలుల మీదికి ఆయన పంపినట్లే, ప్రభువు వారిమీదికి పరిశుద్ధాత్మను పంపినట్టి ప్రాముఖ్యమైన సంఘటన అది. అక్కడ ఏమి సంభవించిందో దాని సంగ్రహం పేతురు అపొస్తలుల కార్యములు 11:15లో చెప్పినట్టు మనం చూడగలం: "నేను మాటలాడ నారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను." అది నిజంగా ఒక అద్భుతమైన సంఘటన, కాని ఆ దినాన జరిగి అత్యధికంగా గమనించవలసిన సంభవమేమంటే ప్రజలు రక్షింపబడ్డారు. అది ఎలా సంభవించింది?

## పరిశుద్ధాత్మ వారి మీదికి దిగుటవలన వారు రక్షింపబడలేదు

పేతురుచే ప్రకటింపబడిన సందేశాన్ని వింటున్నవారి మీదికి పరిశుద్ధాత్మ దిగి వచ్చాడు. కాని వారిని రక్షించింది ఆ కార్యం కాదు. అన్యజనులు సువార్త విని విధేయులగుటకు పాత్రులు కారని భావించకుండునట్లు అది యూదులకు సూచనయై ఉంది. అక్కడనుండి అన్యజనులు సంఘంలోనికి అంగీకరించబడతారనడానికి అది

యూదులకును, అన్యజనులకును సూచనయైయుంది (అపొస్తలుల కార్యములు 11:18; 15:8).

## నైతిక స్థితివలన రక్షింపబడలేదు

నైతికమైన మంచితనం ఒక వ్యక్తిని రక్షించగలిగినదైతే, నిశ్చయంగా కొర్నేలీ ఆ మార్గంలో రక్షింపబడియుండేవాడే; ఎందుకంటే అతడు నైతికపరంగా అత్యుత్తముడు, "అతడు తన యింటివారందరితో కూడ దేవునియందు భయభక్తులు గలవాడైయుండి, ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు" (అపొస్తలుల కార్యములు 10:2). కొర్నేలీ నైతికమైనవాడును భక్తిపరుడునై ఉన్నప్పటికిని, పేతురు వచ్చి ప్రభువువారి ఆజ్ఞలను ఉపదేశించేవరకు అతడు రక్షింపబడనివాడుగానే ఉండిపోయాడు.

## బాప్తిస్మము పొంద నాజ్ఞాపింపబడ్డారు

పేతురు తన ప్రసంగాన్ని ముగించినప్పుడు, "యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను" (అపొస్తలుల కార్యములు 10:48). పేతురు జారీ చేసిన ఆజ్ఞకు కొర్నేలీయు అతనితో ఉన్నవారు లోబడినప్పుడు రక్షించబడ్డారు. పేతురును పిలిపించుకొనుమని చెప్పడానికి వచ్చిన దూత, "నీవును నీ యింటి వారందరును ఏ మాటలవలన రక్షణ పొందుదురో ఆ మాటలు అతడు నీతో చెప్పును" (అపొస్తలుల కార్యములు 11:14). తరువాత కాలంలో పేతురు రాసింది యిదే సంగతి, "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:21).